# మునసబు!

శ్రీ ఆయపిళ్ల సత్తిబాబు

మునసబు మీసాలనాయుడు పేరు ఆ చుట్టుపట్ల ఐదారు గ్రామాలకు ఏనుక్కి సింహ స్వప్నం లాంటిది. అతడు లేనిదీ ఏవ్యవహారంకూడ సెటిల్ కాదు. దావా తంటాలేవివచ్చినా అతడి తీర్పే న్యాయబద్ధం శాస్త్ర సమ్మతమూను. సముద్దార్లు (Revenue Inspectorలు) ఆమేన్లుకూడ మునసబు లేకపోతే దస్తు వసూళ్ళకు రారు. అసలు మునసబు పేరు గవర్లు. గవర్లు గాంభీర్యమయిన వ్యక్తి. అరగజం వెడల్పుపైన ఆరడుగుల మనిషి. కిర్రుచెప్పులు వేసుకుని, సన్నగ దువ్విన గిరజాలు జుత్తుతో, చేతిపొట్టి కర్రతో, వెనుక, చాకలి మంగళ్లతో నిమ్మకాయలు నిలవేసే మీసాలను మెలి వేసుకొంటో బయల్దేరాడంటే పిట్టలుకూడ నీళ్లు తాగవని ఆచుట్టు ప్రక్కల్లో చెప్తారు.

ఆ మునసబు కొడుకే సూరయ్య, సూరయ్య నేను ఆ ఊరు బడిలో ఐదో క్లాసు చదివేవాళ్లం. సూరయ్య 17 సంవత్సరాలవాడయినా క్లాసులో వట్టి మొద్దు. అయితే అల్లాంటి మొద్దుతో ఎందుకు స్నేహం చేశావంటారు. మానాన్న గ్రామ కరణం. నేను సూరయ్య స్నేహం వదిలేస్తే మానాన్న కరణీకానికి నీళ్లు ధారే.

సూరయ్య రోజూ బడిలో దెబ్బలు తింటూండేవాడు. ఓనాడు సూరయ్య లెక్కలు చెయ్యకపోతే మాష్టరు గట్టిగా కొట్టేశాడు. బడి వదిలాక సూరయ్య నాదగ్గరకు వచ్చేడు. “ఒరే సత్యం! ఎల్లాగయినా ఈ మాష్టర్ని ఊళ్ళోంచి తగిలెయ్యాలి. నేనీ దెబ్బలు తిన లేకుండా వున్నాను” అన్నాడు. నేనది “తప్పు కూడదని చెప్పాను.” అలాక్కాదు నువ్వీ విషయంలో సాయం చెయ్యా”లన్నాడు. ఇంకా, కాదంటే తంటాదేమోనని ఒప్పుకున్నాను.

అదిమొదలు మూడురోజులవరకూ సూరయ్య బడికి రాలేదు. సూరయ్యకు జ్వరంగావుంది బడికి రాడని రోజూ కబురు వచ్చేది.

ఆరోజు రాత్రి సూరయ్యను చూట్టానికి మునసబింటికి వెళ్ళాను. నేవెళ్లేసరికి సూరయ్య పడుక్కుని వున్నాడు. నుదుటను “శొంఠి” పట్టించారు. పైన ఓ కంబళి కప్పారు. మునసబు చుట్టలు చుట్టుకొంటూ ఓ చాపమీద కూర్చున్నాడు. వేపకొమ్మతో విసురుతో మునసబు భార్య ఆ మంచంపైనే కూర్చుంది. నే వెళ్లగానే “రాండి పంతులు” అన్నాడు మునసబు.

“సూరయ్యకెలా వుంది.”

జ్వరం దిగజార్నే లేదయ్యా! మూడుపొద్దుల్నుండీ ఏక లంఖణం!

ఏ గొల్లిగాడి దిష్టిపారిందో, నేక ఆ మొర్రి దయనేదోగాని ఏనుగ నాటబ్బాయి పుల్లతే మారేడు అంది మునసబు భార్య కంట తడి పెడతూ.

సూరయ్య నాకేసి జాలిగా చూశాడు.

“ఔను పాపం! అందులోకి ఈ మాష్టరు పిల్లాపాప అనకండా గొడ్డును బాదినట్లు కొడతాడు” అన్నాను నేను.

ఆఁ— కొట్టిండూ; ఔతే నాతో చెప్పనేదేం రయ్యా అన్నాడు మునసబు. “కొట్టిండయ్యా దుండతిరగ దన్నిండు” అని బొరుమని ఏడవటం మొదలెట్టాడు సూరయ్య.

మునసబు భార్య అమ్మవారు ఆవేసించినట్టుగ లేచింది. “నాకొడుకును కొడతాడూ?— నారత్తాన్ని కొడతాడూ?—వాడిచేతులు పడా, ఆడ్ని కాళ్లెట్టా, ఆడికి పిల్లలేరూ?—ఆడి పిలకనరకా. ఆడు బాపిసోడు కాడూ?—ఆడికంట్లో అగ్గొయ్య. ఆడింట్లో శవాలెత్తా చచ్చినోడు, సాదిరోడు, అంటూ మొదలెట్టింది శాపనాకారాలు.

— ఆశ

ఇల్లాటి దౌర్జన్యాలు, సంఘట్టణలు ఎన్నో జరుగుతున్నై. ఈవిషయాలు పెద్దలు గ్రహించీకూడ ఉపేక్షించి ఊరుకోటం చాల ఆశ్చర్యకరమయిన విషయం. వాటిని బహిరంగంగా “కథాంజలి”కి అర్పించటంలోగల నా ఉద్దేశాన్ని పాఠకులుగ్రహించి దౌర్జన్యరాహిత్యానికి పూనుకుంటారేమో నని.

"ఆడిపని రేపులే—నువ్వెల్లకో అని మీసాలెగే శాడు మునసబు. చవులు మూసుకుని చల్లగా జారేను అక్కణ్ణుంచి.

నోట్లో పుల్లపెట్టుకుని బయలు భూమికి బయల్దే రాడు మాష్టరు. "ఏం మాష్టరయ్యా పిల్లోణ్ణి అంత గట్టిగా కొడతావ్?" అన్నాడు మునసబు అడ్డపొగ చుట్ట పైకిలాగి.

మాష్టరుకి ప్రాణాలు పోయినట్టయింది. ఆగర్జనకు అతడికి తెలీకుండానే చేతిలో చెంబు జారి పోయింది.

"కాదు నాయుడుగారూ నేను తమ పిల్లణ్ణి కొడతానా?"—

"అబద్ధమాడతావ్ ముండాకొడుకా" అంటూ వచ్చి మాష్టరు పిలక లంకించుకున్నాడు మునసబు. తలోక దుద్దూ వేసుకొచ్చారు వాయుళ్లంతా.

ఛడీ—ఫడీ—చప్పుళ్లు వినిపించాయి: పిలక పట్టు తెంపుకుని పారిపొయ్యాడు మాష్టరు కొన ఊపిరి ప్రాణాల్తో.

కన్నులనిండా నీరు గ్రమ్మితే ఇంటికిపోయాను. మరో మూడురోజులకల్లా విఘ్నేశ్వరుడల్లా తయ్యారయాడు సూరయ్య.

పాపం! ఆ మాష్టరుమాత్రం మరి అగుపించలేదు. అనాధుడు!!

---

# సూర్యప్రభ

డాక్టర్ డి. అప్పారావుగారి సంపాదకత్వాన 53, గోవిందప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసునుంచి వెలువడిన "సూర్యప్రభ" తొలిసంచిక మా కార్యాలయం చేరింది. సంచిక వైద్యవిషయాలు సినిమా సంగతులు జోస్యం యింకా ఎన్నో విషయాలకు ప్రత్యేకింపబడి ప్రాముఖ్యత వహింపబడింది. ప్రతి ఆంధ్రుడు చదువవలసిన వుత్తమ పత్రిక సూర్యప్రభ. సంచిక వెల 2 అణాలు, సంవత్సర చందా 1-8-0.

# తెనాలిరామ!

సవ్యతత్వార్ధధామ తెనాలిరామ! ఇది రోహిణీ వారి రెండో చిత్రం. చిత్రంలో మొదటునుంచి చివర వరకు మంచి హాస్యంవుంది. ఆహాస్యం హద్దుమీరకుండా ప్రేక్షకుల్ని కడుపు చెక్కలయ్యేటట్టు నవ్విసుంది. సంభాషణలు వుత్తమంగాను వివేకంగాను వున్నవి. టెక్నిక్ అంత గొప్పగా లేకపోయినా లోటు కన్పించలేదు. ఎడిటింగు చాల బాగుంది. డ్యాన్సు రమ్యంగా వుంది. మానవ సమాజ నిత్యజీవనానికి సంబంధించే యిలాంటి చిత్రాన్ని తెనాలిరామకృష్ణుని పేరు సాయంతో ప్రత్యేకంగా తీసిన దర్శకులు హెచ్. ఎమ్. రెడ్డిగారు నిజంగా స్థవనీయులు. ఇది రెడ్డిగారి తొలి హాస్యచిత్రం. మొత్తంమీద ఈచిత్రం బాగా డబ్బును గృహలక్ష్మిలాగ నిర్మాతలకు యిస్తుంది.


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళ తైలములు, బాణసంచు, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

కుట్టుపని స్వబోధిని

కోట్లు, ట్రౌజర్లు, షర్టులు, జాకెట్లు కత్తిరించి కుట్టు కొత్తపద్ధతులు డ్రాయింగులతో గలదు. స్త్రీలు, పురుషులు, బాలికలు యీ గ్రంథముచూచి సులభముగానభ్యసించతగినది. ప్రతిదర్జీవానికిని ముఖ్యముగా చేతిలోవుండవలసిన పుస్తకము. ధర రు. 1-0.

మహారాజ పుస్తకశాల

అరుణాచలమొదలి వీధి, 18 బీటు, మద్రాసు.